క్లుప్తంగా

జగన్‌తోనే నిరుపేదల జీవితాల్లో వెలుగు
ఎమ్మెల్యే డీఎన్నార్



కైకలూరు: రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి కోసం మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. భుజబలపట్నం గ్రామ సచివాలయలో ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ భుజబలపట్నం సచివాలయం పరిధిలో రూ.24 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశామని ఆయన అన్నారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి, పార్టీ జెండాను ఎగర వేశారు. ఎంపీపీ అడవి వెంకటకృష్ణ మోహన్, జెడ్పీటీసీ కురేళ్ళ బేబి, రాష్ట్ర నాయకులు సయ్యపురాజు గుర్రాజు,మండల పార్టీ అధ్యక్షుడుభ ట్రాజు శివాజీ, సర్పంచ్ గురజాల రామ తులసి, ఎంపీటీసీ పెన్మెత్స సూర్యనారాయణ, మండల కో ఆప్షన్ సభ్యుడు సోమల శ్యామ్ సుందర్, వాసవి రవిరాజు, ఉపసర్పంచ్ జంగం మోషే, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉచ్చుల చిన రాజ పాల్గొన్నారు.

సామాజిక న్యాయం జగన్‌కే సాధ్యం
మండవల్లి: సామాజిక న్యాయం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే సాధ్యమని వైఎస్సార్ సీపీ నాయకుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షుడు అగస్తి ఆదివిష్ణు, పార్టీ నాయకుడు ముంగర మల్లికార్జునరావు, మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు బేతపూడి యేసోబురాజు పేర్కొన్నారు. లింగాలలో ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఎంపీటీసీ కమదన నాయనబాబు, సొసైటీ అధ్యక్షుడు గరికిపాటి రామ్మోహనరావు, శివాలయం చైర్మన్ రాజులపాటి యశోధనరావు, మాజీ సర్పంచ్ మోహనరావు పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన ఉండాలి
గుడివాడరూరల్: పట్టణంలోని ఏలూరురోడ్ జీ3 సింధూర థియేటర్ వెనుకా నివాసముంటున్న రంభ జగదీష్ (70)కు శుక్రవారం ఉదయం గుండెనొప్పి రావడంతో కన్నుమూశారు. కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య నేత్రదానంపై జగదీష్ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి వారిని నేత్రదానానికి ఒప్పించారు. చినకాకానికి చెందిన శంకర్ నేత్రాల వైద్యులకు సమాచారం అందించగా వైద్యులు నీరజ, లక్ష్మి వచ్చి జగదీష్ నేత్రాలను సేకరించారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ
పామర్రు: స్థానిక చాట్లవానిపురంలోని నిరుపేదలైన వృద్ధులకు దాతలు శుక్రవారం దుప్పట్ల పంపిణీ చేశారు.ఉయ్యూరు గ్రామానికి చెందిన గుర్రాల మధుసూదన్‌రావు వితరణలో వృద్ధులకుదుప్పట్లుపంపిణీ చేశారు.పామర్రు పద్మశ్రీ ఘంటసాల కళాపీఠం అధ్యక్షుడు కా టూరి వెంకట మురళీ కృష్ణ, క్రైస్తవ సంక్షేమ సంఘ అధ్యక్షుడుసాల్మన్ కొల్లాబత్తుల పాల్గొన్నారు.

ఘనంగా ఎవల్యూషన్ డే
గుడివాడరూరల్: స్థానిక సుందరయ్య భవన్‌లో ఎవల్యూషన్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత అధ్యాపకుడు గాంధీ మాట్లాడుతూ చార్లెస్ డార్విన్‌ను స్మరిస్తూ నవంబర్ 24వ తేదీని ఎవల్యూషన్ డేగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. సీపీఎం కార్యదర్శి ఆర్సీపీ రెడ్డి, ప్రజా నాట్యమండలి కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, ఐద్వా పట్టణ కార్యదర్శి పి.రజని పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
తోట్లవల్లూరు: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి సూచించారు. మండలంలోని పెనమకూరు రైతుభరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. రైతులు ఆర్‌బీకేలకు ధాన్యం విక్రయించి న్యాయబద్ధమైన ధర పొందాలని ఎంపీపీ ఈడ్పుగంటి రా జామణి తెలిపారు. తహసీల్దార్ కుసుమకుమారి, ఎంపీటీసీ సభ్యుడు మరీదు మధుబాబు, ఏవో జి.నాగేశ్వరరావు, ఆర్‌బీకే చైర్మన్ బోలెం వీరబాబు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా సాయం
కూచిపూడి(మొవ్వ): కూచిపూడి సచివాలయ పరిధిలో ఈ నెల 23వ తేదీన గుండెపోటుతో మృతి చెందిన మట్టా నరేష్ కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం వైఎస్సార్‌బీమా రూ.10 వేలను అందజేశారు. గ్రామ సచివాలయ కన్వీనర్లు కొల్లూరి వెంకటశ్రీనివాసరావు, మద్దాలి కామేశ్వరరావు, నాయకులు కాటూరి శ్రీకాంత్‌ల చేతుల మీదగా మృతి భార్య మట్టా శైలజకి నగదు అందజేశారు.

లంక భూముల రైతులకు మహర్దశ

- నేడు లంక భూముల రైతులకు పట్టాల పంపిణీ
- తోట్లవల్లూరులో చురుగ్గా ఏర్పాట్లు
- మండల వ్యాప్తంగా 2891 మందికి పట్టాలు



తోట్లవల్లూరు లంక భూముల్లో సాగవుతున్న చెరకు పైరు

తోట్లవల్లూరు: నలభై ఏళ్లకుపైగా సొసైటీల పేరుతో లంక భూములను చిన్న, సన్నకారు రైతులు సాగు చేస్తూ వస్తున్నారు. ఇప్పటి వరకు ఆయా భూములపై వారికి సరైన హక్కులు లేకుండా పోయాయి. లంక భూములకు పట్టాలు ఇవ్వాలన్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయంతో ఆయా భూములకు కూడా విలువ పెరగబోతోంది. భూమిపై రైతులకు హక్కులు ఏర్పడటంతోపాటు ప్రభుత్వం అందించే రైతుభరోసా, విత్తనాలు, ఎరువులు, బ్యాంకు రుణాలు, పంట నష్ట పరిహారం అందుకోవటానికి అవకాశం ఏర్పడనుంది.

1,421 ఎకరాలు.. 2,891 మంది రైతులు

మండలంలోని దేవరపల్లి, చాగంటిపాడు, సౌత్‌వల్లూరు, నార్త్‌వల్లూరు, రొయ్యూరు గ్రామాలకు సంబంధించి 1421 ఎకరాలకుగానూ 2,891 మంది రైతులకు లీజుపట్టాలు పంపిణీ చేయనున్నారు. దేవరపల్లిలో 252 మందికి 93 ఎకరాలు, చాగంటిపాడులో 492 మందికి 281 ఎకరాలు, సౌత్‌వల్లూరులో 1077 మందికి 511 ఎకరాలు, నార్త్‌వల్లూరులో 751 మందికి 358 ఎకరాలు, రొయ్యూరులో 319 మందికి 175 ఎకరాలకు పట్టాల పంపిణీ జరగనుంది. వీరిలో ఎస్సీ లబ్ధిదారులు 1999 మంది, ఎస్టీ లబ్ధిదారులు 27 మంది, బీసీ లబ్ధిదారులు 843 మంది, ఓసీ లబ్ధిదారులు 22 మంది ఉన్నారు.

పట్టాల పంపిణీకి ఏర్పాట్లు..

తోట్లవల్లూరు జెడ్పీ పాఠశాల క్రీడా మైదానంలో శనివారం లంక భూముల రైతులకు పట్టాల పంపిణీ జరగనుంది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ పి.రాజాబాబు, మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు జరిగే కార్యక్రమంలో రైతులకు పట్టాలు పంపిణీ చేయనున్నారు.

సంతోషంగా ఉంది..



కృష్ణానది గర్భంలో భూములు సాగు చేస్తున్న తమకు పట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకోవటం చాలా ఆనందంగా ఉంది. మా భూమిపై మాకు హక్కు ఏర్పడటంతోపాటు ప్రభుత్వం నుంచి రాయితీలు పొందటానికి అవకాశం ఏర్పడుతుంది.

–నక్కా అంజియ్య, తోట్లవల్లూరు

రైతులకు ఎంతో మేలు



లంక భూములకు పట్టాలు ఇవ్వాలని సీఎం జగనన్న తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనది. గత ప్రభుత్వాలకు భిన్నంగా ఎవరూ చేయని ఆలోచన ఈ ప్రభుత్వం చేసింది. లంక భూములకు పట్టాలు ఇవ్వటం వలన సన్న, చిన్న కారు రైతులకు ఎంతో మేలు.

–గోనేపల్లి శ్రీనివాసరావు, తోట్లవల్లూరు

సీఎం జగన్ నిర్ణయం చారిత్రాత్మకం



లంక భూములు సాగు చేస్తున్న రైతులకు పట్టాలు ఇవ్వాలనే ఆలోచన చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం చారిత్రాత్మకమైనది. జగనన్న నిర్ణయంతో తోట్లవల్లూరు మండలంలో 2891 మంది రైతులకు మేలు జరగనుంది. రైతుల తరపున సీఎం జగనన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు.

–కైలే అనిల్‌కుమార్, ఎమ్మెల్యే, పామర్రు

సంక్షేమం కావాలంటే మళ్లీ జగన్నే గెలిపించండి

గుడివాడరూరల్: మండలంలో 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఎంపీపీ గద్దే పుష్పరాణి పేర్కొన్నారు. బొమ్ములూరు గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులతో ఇంటింటికీ కరపత్రాల రూపంలో గ్రామస్తులకు అందజేసి వివరించారు. జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ మాట్లాడారు. గ్రామంలో ఉన్న వైఎస్సార్ సీపీ దిమ్మ వద్ద పార్టీ జెండాను ఎంపీపీ నాయకులతో కలసి ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, గుడివాడ క్లబ్ అధ్యక్షుడు గుత్తా నాని, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ, మండల సచివాలయాల కన్వీనర్ కారే జోసఫ్, మండల యూత్ నాయకుడు కర్రే నాని, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహసారథులు, కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.



బొమ్ములూరులో పథకాలు వివరిస్తున్న ఎంపీపీ గద్దే, వైఎస్సార్‌సీపీ నాయకులు



పుట్టగుంటలో మాట్లాడుతున్న ఎంపీపీ పెయ్యల ఆదాం



గురజాడలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న వైస్ ఎంపీపీలు మహేష్, సీతారామయ్య

పేదలకు అండగా జగనన్న ప్రభుత్వం

గుడ్లవల్లేరు: పేదలకు అండగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ జగనన్న ప్రభుత్వం భరోసాను ఇస్తుందని ఎంపీపీ కొడాలి సురేష్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్ అన్నారు. పల్లెకు పోదాం కింద పెంజెంద్రలో శుక్రవారం సదస్సులను నిర్వహించారు. ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ పడమటి సుజాత, ఎంపీడీఓ డి.శ్రీనివాస్, తహసీల్దార్ అబ్దుల్ రెహ్మాన్ మస్తానా, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శాయన రవి, ఈఓపీఆర్డీ వి.దిలీప్‌కుమార్, సర్పంచులు గళ్లా అక్కయ్య, రేమల్లి తాతబ్బాయ్, ఎంపీటీసీ వైదేహి, వలంటీర్లు పాల్గొన్నారు.

గుడివాడరూరల్: నందివాడ మండలం పుట్టగుంట గ్రామంలో ఏపీ నీడ్స్ జగనన్న కార్యక్రమాన్ని శుక్రవారం సచివాలయం వద్ద నిర్వహించారు. నందివాడ ఎంపీపీ పెయ్యల ఆదాం మాట్లాడుతూ ప్రత్యక్ష, పరోక్ష నగదు బదిలీల ద్వారా 4320 మందికి రూ.11.89 కోట్లు ప్రయోజనం కలిగిందని వివరించారు. అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మరొక రూ.1.50 కోట్లు వెరసి మొత్తం రూ.13.40కోట్లు లబ్ధి చేకూరిందని, 20 మందికి ఇళ్ల పట్టాలు అందజేశామని ఎంపీపీ వివరించారు. గ్రామ సర్పంచ్ తెన్నేటి విజయ భాస్కరరెడ్డి, ఒడ్డులమెరక సర్పంచ్ తోట గోపాలకృష్ణ, వైఎస్సార్‌సీపీ సీనియర్‌నాయకుడు కందుల నాగరాజు, గూడపాటి వెంకటేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ కాజా రంగారావు, ఎంపీడీవో వీఎస్ నాగేశ్వరరావు, తహసీల్దార్ భవన్నారాయణ, ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి కె.రామ్మోహనరావు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహసారథులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పమిడిముక్కల: మండలంలోని గురజాడ గ్రామంలో శుక్రవారం 'ఏపీకి జగనే ఎందుకు కావాలి', పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామంలో డీబీటీ కింద రూ.11.38 కోట్లు, నాన్ డీబీటీ కింద రూ.2.95 కోట్లు కలిపి మొత్తం రూ.14.33 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. పార్టీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, వైస్ ఎంపీపీలు గంజాల సీతారామయ్య, కొడమంచిలి మహేష్, ఉపసర్పంచ్ షుకూర్, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, ఈవోఆర్డీ వెంకటేశ్వరరావు, ఏవో రాజు, కార్యదర్శి రమణ పాల్గొన్నారు.

కనుమూరు(పామర్రు): మండలంలోని కనుమూరు గ్రామ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్‌జగన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ పాల్గొని పార్టీ జెండాను ఎగుర వేశారు. అనంతరం గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. వైస్‌ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ యార్లగడ్డ పావని, మండల సచివాలయకన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, పార్టీ నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, కొడాలి సురేష్, ఆర్ రాజశేఖర్,ఆర్ వెంకటేశ్వరరావు, గ్రామ కన్వీనర్ ఆంజనేయులు, అంబేద్కర్, పీఏసీఎస్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, ఎంపీడీవో వై. రామకృష్ణ, ఈవోపీఆర్డీ ప్రకాష్, కార్యదర్శి సోమేశ్వరరావు తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పాములపాడు(పెదపారుపూడి): మండలంలోని పాములపాడు సచివాలయం వద్ద శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ గోగం సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. గ్రామంలో పార్టీ జెండాను ఎగుర వేశారు. ఈవోపీఆర్డీ వి.శ్రీనివాసరావు, సచివాలయాల మండల కన్వీనర్ జాజుల చిన్నారి, సర్పంచ్‌లు ప్రత్తిపాటి హార్షవర్ధన్, నాగదేశి సుబ్రహ్మణ్యం, వి.స్వాతి, మండల రైతు విభాగం కన్వీనర్ జూపల్లి శేఖర్, మండల కన్వీనర్ గోళ్ళ సోమేశ్వరరావు, పార్టీ నాయకులు చిగురుపాటి శ్రీధర్, మూల్పూరి చంద్రశేఖర్, కుమ్మరి రాజేష్ పాల్గొన్నారు.

కలిదిండి: మండలంలోని కొచ్చర్ల సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు పార్టీ నాయకులతో కలిసి పార్టీ జెండాను ఎగరవేసి, సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు తిరుమాని రమేష్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పాము రవి కుమార్, కొచ్చెర్ల సర్పంచ్ ఆళ్ళ రాము, పీఏపీఎస్ అధ్యక్షుడు చార్లెస్, పాము రమేష్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం

ముదినేపల్లి రూరల్: మండలంలోని పెదగొన్నూరులో 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని శుక్రవారంనిర్వహించారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ సచివాలయం వద్ద సంక్షేమ పథకాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును, వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ తాడంకి శిరీష, ఎంపీటీసీ సభ్యుడు తుమ్మలచర్ల ఏసుబాబు,వైస్‌ఎంపీపీ చొప్పర్ల సునీత, వైఎస్సార్ సీపీనాయకులు మోట్రు ఏసుబాబు కోమటి విష్ణువర్ధన్, భాగ్యలక్ష్మి, కోటప్రోలు సుబ్బా రావు, బత్తుల ప్రసాద్, బత్తిన కిషోర్, యండూరి సుబ్బారావు,నెక్కల స్వాతి, బండి చంటి, శ్రీనివాస్, బండి నాగబాబు, బత్తుల నాని, పేతు రాజా పాల్గొన్నారు.

కూచిపూడి(మొవ్వ): మండలంలోని కూచిపూడిలోని సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. పార్టీ అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, సచివాలయ కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, గ్రామ కన్వీనర్లు కొల్లూరి శ్రీనివాసరావు, మద్దాలి కామేశ్వరరావు, గ్రామ కన్వీనర్ లంకపల్లి సుబ్రమణ్యం, నాయకులు కొండవీటి అమర బాలేశ్వరరావు, కాటూరి శ్రీకాంత్, కైలా రామారావు, కొమ్ముకూరి నాగభూషణరావు, పి.శ్రీను పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

ముదినేపల్లి రూరల్: ముఖ్యమంత్రి జగనన్న రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. మండలంలోని ఊటుకూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి సంబంధించిన రూ.18 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లకు శిలాఫలకాన్ని ఆవిష్కరించి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతీ సచివాలయ పరిధిలో రూ.20 లక్షల వ్యయంతో సీసీరోడ్లు డ్రెయిన్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇలాంటి పనులు నియోజకవర్గంలో ఇప్పటికే 80 శాతానికి పైగా పూర్తయ్యాయని చెప్పారు. వీటిన్నంటినీ పరిగణనలోనికి తీసుకొని ముఖ్యమంత్రి జగనన్నను ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, సర్పంచ్ సుధాబత్తుల వరలక్ష్మీ, ఎంపీటీసీ సభ్యురాలు దూసనపూడి లక్ష్మీకుమారి, రావిగుంట సర్పంచ్ అర్జా కిషోర్, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు నాయకులు రంగిశెట్టి నరసింహారావు, రాచూరి కుమార్, కూనపురెడ్డి సత్యనారాయణ, దివి సతీష్, పత్తి శ్రీనివాసరావు, మీసాల రామకృష్ణ, దూసనపూడి ప్రవయ్యదాసు, పెయ్యేటి కిరణ్మయి, సుధాబత్తుల రమణ, కృష్ణ, శివ, ఈవోపీఆర్డీ డి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



ఊటుకూరులో సీసీ రోడ్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

హెచ్చరిక బోర్డుల ఏర్పాటు
తోట్లవల్లూరు: కృష్ణానది పరీవాహక ప్రాంతంలో పోలీసులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఎస్ఐ పి.విశ్వనాథ్ ఆధ్వర్యంలో మండలంలోని రొయ్యూరు, వల్లూరుపాలెం, తోట్లవల్లూరు, ఐలూరు గ్రామాల పరిధిలోని కృష్ణానది స్నానపు ఘాట్లు, రేవుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను పోలీసులు ఏర్పాటు చేశారు. కార్తికమాసం నేపథ్యంలో ప్రమాదకర ప్రదేశాల్లో స్నానాలు చేయకూడదని హెచ్చరిస్తూ బోర్డులు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

గోనె సంచులు సిద్ధం
గుడ్లవల్లేరు: మండల వ్యాప్తంగా 17 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గోనె సంచులను సిద్ధం చేసినట్లు ఏఓ సునీల్ శుక్రవారం చెప్పారు. మండలంలో 9 వేల హెక్టారుల్లో 67 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం పండుతుందన్నారు. ధాన్యం శాంపిళ్లను పరీక్ష చేయించుకుని కొనుగోలు కేంద్రాల్లో ఖాళీ గోనె సంచులను తీసుకెళ్లాలని రైతులకు పిలుపునిచ్చారు.

యోగా పోటీలకు ఎంపిక
గుడివాడరూరల్: సౌత్‌వెస్ట్ అంతర్ యూనివర్శిటీ యోగా పోటీలకు ఏఎన్‌ఆర్ కళాశాల విద్యార్థిని ఎంపికైందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీజేఎస్ కుమార్ శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన కృష్ణా విశ్వవిద్యాలయంలో జరిగిన అంతర్ కళాశాలల యోగా పోటీల్లో ఏఎన్‌ఆర్ కళాశాల విద్యార్థిని బృందం తృతీయస్థానం సాధించిందన్నారు. ఈ పోటీల్లో బీకాం కంప్యూటర్ చదువుతున్న విద్యార్థిని కె.చందు ప్రత్యేక ప్రతిభ కనబర్చి సౌత్ వెస్ట్ అంతర్ యూనివర్శిటీ యోగా పోటీలకు కృష్ణాయూనివర్శిటీ యోగా టీమ్‌కు ఎంపికైందన్నారు. వీరు కృష్ణా యూనివర్శిటీ తరపున డిసెంబర్ 1వ తేదీ నుంచి 4వ తేదీ వరకు జరిగే అన్నా యూనివర్శిటీ తిరుచానూరు(తమిళనాడు) యోగా సౌత్‌వెస్ట్ అంతర్ యూనివర్శిటీ పోటీల్లో పాల్గొంటారని వివరించారు. విద్యార్థినిని కళాశాల పాలకవర్గ ప్రెసిడెంట్ ఎల్‌ఆర్‌కె ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కేఎస్ అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శివనాథ్, పీజీ లైబ్రేరియన్ బీఎస్ఎస్ పద్మజ, ఫిజికల్ డైరెక్టర్ వీర్ల గోపి, అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఘనంగా హోలీక్రాస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

కైకలూరు: హోలీక్రాస్ స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుక ఆటపాకలో అట్టహాసంగా శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ హాజరయ్యారు. విద్యార్థులకు 25 ఏళ్లుగా విద్యారంగంలో సేవలు అందించడం అభినందనీయమని చెప్పారు. సర్పంచ్ తలారి మణిమ్మ, బిషప్ తెలగతోట జోసెఫ్ రాజారావు, ఫాదర్ మువ్వల ప్రసాద్, సిస్టర్ వీణా, ఎంఈఓలు డి రామారావు, వి శ్రీనివాసరావు, టౌన్ సీఐ ఆకుల రఘు, మండవల్లి సర్పంచ్ మెండ జాన్సీ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ సభ్యులు కూనవరపు సతీష్, తలారి జాన్, మెండ సురేష్ బాబు, కన్నా బాబు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పండ్ల రసాలతో అభిషేకం

గుడివాడరూరల్: పట్టణంలోని శ్రీగౌరీశంకర స్వామి దేవస్థానంలో కార్తికమాసం సందర్భంగా శుక్రవారం ఏకాదశి సందర్భంగా స్వామి, అమ్మవార్లకు సహస్ర దీపార్చన, శివలింగానికి 16 రకాల పండ్ల రసాలతో అభిషేకాలు, పంచ హారతులు, కుంకుమ, పసుపు, గంధం, విభూది, పలు రకాల అభిషేకాలను ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చరణల మధ్య వైభవంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ పంచకర్ల వెంకట్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో నటరాజ షణ్ముకం, అర్చకులు గిరిచంద్ర, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

జమీదగ్గుమిల్లి(పామర్రు): గ్రామంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో కార్తిక మాసం ద్వాదశి క్షీరాబ్ది ద్వాదశి మహా విష్ణువుకి ఎంతో ఇష్టమైన రోజుని పురస్కరించుకుని శుక్రవారం ఆలయంలో విశేషంగా అభిషేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయంలో మూల విరాట్ మూర్తులకు, ఉత్సవ మూర్తులకు ప్రత్యేకంగా పంచామృతాలైన ఆవుపాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనే పంచదారలతో అభిషేకాలు చేశారు. నవరసాలతో విశేషంగా స్వామిని అభిషేకించారు. ఆలయ ప్రాంగణంలో ధాత్రి దేవిగా తులసీ మొక్కను, విష్ణుమూర్తిగా ఉసిరి మొక్కలను ఏర్పాటు చేసి విశేషంగా పూజలు చేశారు. ఈ మొక్కల చుట్టూ దీపాలను వెలిగించి పూలు నిర్వహించారు. భక్తులు కాకర్ల సీతారామాంజేయదాసు, చంద్రావతి, కాకర్ల కృష్ణదాసు పుష్పావతి, శీతాల సాయిబాబు శివనాగమణి దంపతులు భక్తుల సౌజన్యంతో ఆలయంలో పూజా కార్యక్రమాలను బృందావనం చక్ర పద్మ నరసింహం ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఆలయంలో స్వామికి పంచ నక్షత్ర హారతులను ఘనంగా ఇచ్చారు. భక్తులు అందరికీ స్వామివారి నీరాజన మంత్రపుష్పాలను తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. గ్రామ సర్పంచ్ కె.చంద్రశేఖర్‌రావు, భక్తులు కాకర్ల అనూరాధ, నాగలక్ష్మి, రావూరి ఉమా, బేబి సరోజని తదితరులు పాల్గొన్నారు.



గౌరీశంకరస్వామి దేవస్థానంలో అమ్మవారికి శివలింగాలతో సహస్ర దీపార్చన



ధాత్రి పూజ చేసి దీపాలను వెలిగిస్తున్న భక్తులు

మాత దీవెనలు అందరిపై ఉండాలి
గుడివాడరూరల్: రాష్ట్ర ప్రజలపై గుణదల మాత దీవెనలు ఎప్పుడూ ఉంటాయని విజయవాడ కథోలిక మేత్రాసన బిషప్ తెలగతోటి రాజారావు అన్నారు. స్థానిక ఏలూరురోడ్‌లోని మౌంట్ కార్మెల్‌మాత (ఆర్సీఎం) చర్చిలో వికారేట్ పరిధిలోని విచారణ గురువు గుజ్జుల మైఖేల్ ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత గుణదల మాత పుణ్యక్షేత్రం నూరు వసంతాల పండుగను పురస్కరించుకుని బిషప్ రాజారావు ప్రత్యేక దివ్యబలిని సమర్పించారు. ఆయన మాట్లాడుతూ గుణదల పుణ్యక్షేత్రం విజయవాడలో వెలసి 99 సంవత్సరాలు పూర్తయ్యిందని వచ్చే ఏడాది ఫిబ్రవరి 11వ తేదీకి 100 సంవత్సరాలకు చేరుకుంటుందన్నారు. విజయవాడ మేత్రాసనం పరిధిలోని వికారేట్‌లలో మేరీమాత పండుగకు ఏవిధంగా సిద్ధపడాలో తెలియచేస్తున్నామన్నారు. పాస్టర్లు మువ్వల ప్రసాద్, కొనకళ్ల మరియన్న, గాబ్రియేల్, ఏలేటి జయరాజు, లూయిస్‌రాజు, సహాయ గురువు జాన్ హరీష్, కౌన్సిల్ అధ్యక్షుడు ఏలేటి జ్యోషి, సంఘస్తులు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య అభివృద్ధికి కృషి

గుడివాడరూరల్: మండల మహిళా సమాఖ్య అభివృద్ధికి కృషి చేస్తానని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా ఎన్నికైన తోట నాగమునిమ్మ పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం మండల మహిళా సమాఖ్య నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలిగా తోట నాగ మునిమ్మ (చిరిచింతల), సెక్రటరీగా గొర్రె జానకీదేవి (మోటూరు), కోశాధికారిగా యలవర్తి చంద్రకుమారి (దొండపాడు), మరో ఇద్దరికి పాలకవర్గ సభ్యులుగా 2023–24 సంవత్సరానికి 19 గ్రామ సంఘాల సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని డ్వాక్రా గ్రూపు సభ్యుల సమస్యలతో పాటులతో మహిళల సమస్యల పరిష్కారానికి సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులను వెలుగు ఏరియా కో ఆర్డినేటర్ డీటీ సుందరరావు, ఏపీఎం డి.సాంబశివరావు, వెలుగు కార్యాలయ సిబ్బంది, డ్వాక్రా సంఘాల మహిళలు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో సమాఖ్య సభ్యులు, డ్వాక్రా మహిళలు, వెలుగు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మండల మహిళా సమాఖ్య సభ్యులతో అధ్యక్షురాలు మునిమ్మ

ఘనంగా పట్టాభి సీతారామయ్య జయంతి
గుడివాడరూరల్: స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రబ్యాంక్ వ్యవస్థాపకుడు పట్టాభి సీతారామయ్య జయంతిని గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్‌క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత పట్టాభి చిత్రపటానికి స్టేడియం కమిటీ సెక్రటరీ పర్వతనేని ఆనంద్, వాకర్స్‌క్లబ్ కమిటీ సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ ఆంధ్రజాతిని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లిన మహానుభావుడు పట్టాభి అన్నారు. లక్షలాది మందికి ఉపాధి కల్పించిన గొప్ప వ్యక్తి పట్టాభి అని కొనియాడారు. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు ఆర్జా ప్రసాద్, కార్యదర్శి వంగపండు బ్రహ్మాజీ, లింగం చిట్టిబాబు, బొప్పన కుటుంబరావు, మొన్నలూరి రామకృష్ణ, పొన్నూరు సత్యనారాయణ, కొమరోలు రామకృష్ణ, జుజ్జవరపు వెంకటేశ్వరరావు, కోన రామారావు, గాదంశెట్టి బసవేశ్వరరావు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఓటు హక్కును యువత వినియోగించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో పద్మావతి

గుడివాడరూరల్: ఓటు హక్కును వజ్రాయుధంలా యువత వినియోగించుకోవాలని ఆర్డీవో పి.పద్మావతి పేర్కొన్నారు. సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ (సీవీప్)లో భాగంగా స్థానిక హోమియోపతి కళాశాల విద్యార్థులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ సమాజంలో మార్పునకు శ్రీకారం చుట్టే అవకాశం నేటి యువతకు మాత్రమే ఉందన్నారు. మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, తహసీల్దార్ కె.ఆంజనేయులు, ఎలక్షన్ డీటీ బి.లోకరాజు, ఆర్ఐ నాగబాబు,ప్రిన్సిపాల్‌సాంబమూర్తి,హోమియోరీసెర్చ్‌సెంటర్‌రాజ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు నమోదుపై అవగాహన

మొవ్వ: మొవ్వలో శుక్రవారం సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ కార్యక్రమం నిర్వహించారు. శ్రీ వేమూరి సుందర రామయ్య ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. వ్యాసరచన, డిబేట్, క్విజ్ పోటీలు నిర్వహించారు. తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాధవి, ఇతర అధ్యాపకులు, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.